ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.06.04.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. తమిళనాడులోని రామేశ్వరంలో నూతనంగా నిర్మించిన పంబన్ రైల్ వంతెనను మరికాసేపట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు.
2. శ్రీరామనవమి పండుగను దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు.
3. వచ్చే ఏడాది మార్చి ఆఖరు నాటికి యావత్ భారతదేశంలోనే నక్సలిజం ఒక చరిత్రగా మిగిలిపోతుందని హోంమంత్రి అమిత్ షా అన్నారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది.

---------------------

**REV. PM - SL VISIT - RAILWAY PROJECTS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ శ్రీలంక పర్యటన చివరి రోజున ఈ ఉధయం అనురాధపురం చేరుకున్నారు. జయశ్రీ మహాభోది ఆలయాన్ని సందర్శించి ఆశీస్సులు అందుకున్నారు. ప్రధానమంత్రి శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిసనాయకేతో కలిసి అనురాధపురంలో భారత్ అందించిన 91.27 మిలియన్ డాలర్ల సహకారంతో అభివృద్ధి పరిచిన మహో ఓమంతాయి రైల్వే లైన్ ను ప్రారంభించారు. శ్రీలంక రాజధాని కొలంబోకు ఆ దేశ ఉత్తర ద్వీపంతో అనుసంధానంగా ఈ లైన్ నిర్మించారు. మహో అనురాధపుర సెక్షన్ లో ఏర్పాటు

చేసిన సిగ్నలింగ్ వ్యవస్థ ఫలకాన్ని కూడా ఉభయ నాయకులు ప్రారంభించారు. రెండు ప్రాజెక్టులకు భారత్ ఆర్థికసాయం అందించింది. నిన్న భారత్, శ్రీలంక దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు పునరుత్తేజం కల్పించి పటిష్టపరిచే అంశంపై నరేంద్ర మోదీ శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే విస్తృత చర్చలు జరిపారు. ఉభయ దేశాల మధ్య గాఢమైన స్నేహానికి గుర్తుగా మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్రవిభూషణ్ ప్రధానం చేశారు.

**NSD**

--------------------------------

**PM - PAMBAN INAUGURATION**

తమిళనాడులోని రామేశ్వరంలో నూతనంగా నిర్మించిన పంబన్ రైల్ వంతెనను మరికాసేపట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. భారత వైమానిక దళం హెలికాప్టర్ ద్వారా ఆయన శ్రీలంక నుంచి మండపం వైమానిక స్థావరం చేరుకుంటారు. ఈరోజు శ్రీరామనవమిని పురస్కరించుకుని రామేశ్వరాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం సముద్రంపై నిర్మించిన వంతెనను, సుమారు 8 వేల 300 కోట్ల రూపాయల విలువైన రోడ్డు, రైల్ ప్రాజెక్టులను ప్రారంబిస్తారు. కొత్త రైల్ వంతెనపై వెళ్లే రామేశ్వరం, తాంబరం ఎక్స్ ప్రెస్ రైల్ ను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. రామేశ్వరాన్ని ప్రధాన భూభాగాన్ని అనుసంధానం చేస్తూ రెండు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ రైలు బ్రిడ్జి దేశంలోనే మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ సముద్ర వంతెనగా నిలిచింది. కాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నాం శ్రీలంక నుండి భారత్ కు రానున్నారు. కాగా ఈ మేరకు రామేశ్వరంలో కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్,

డాక్టర్ ఎల్ మురుగన్ పాల్గొంటారు.  ఈ రైలు వంతెన 550 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రెండు లైన్ల రైల్ పట్టాలు నిర్మించారు.

**NSD**

--------------------------------

**RAM NAVAMI**

శ్రీరామనవమి పండుగను దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. లోక కళ్యాణం కోసం అవతరించిన శ్రీరామునికి, సీతమ్మవారికి ఈ శుభదినాన వైభోవోపేతంగా కళ్యాణం నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని దేవాలయాలలోనే కాకుండా వాడవాడలా ప్రత్యేక పందిళ్లు ఏర్పాటు చేసి సంప్రదాయ వేడుకల మధ్య సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని జరిపిస్తున్నారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ  దేశ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ మత సిద్ధాంతాలను, న్యాయాన్ని, కర్తవ్య విధిని ప్రతిబింబిస్తుందని రాష్ట్రపతి సామాజిక మాధ్యమంలో తెలిపారు. శ్రీరామ చంద్రుడు స్థాపించిన రామరాజ్యం అనే ఆదర్శ పాలనా విధానం ప్రజలందరి సుఖ సంతోషాలు, సమాన న్యాయం వాంఛిస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన భారత దేశ లక్ష్యసాధనకు సంఘటితంగా పని చేసేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయాలని రాష్ట్రపతి దేశ ప్రజలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సందేశంలో అన్నివేళాల

శ్రీరామ చంద్రమూర్తి ఆశీర్వచనాలు మనకు దారి చూపుతూనే ఉంటాయని తెలిపారు. ఈ రోజు తాము జరపబోయే రామేశ్వర పర్యటనను కూడా మోదీ గుర్తు చేశారు.

**NSD**

--------------------------------

**Telangana- Celestial Wedding**

తెలంగాణలోని భద్రాచలంలో మిథిలా స్టేడియంలో వేలాది మంది భక్తుల హర్షధ్వానాల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

**MSL**

-------------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------------

**SHAH - CHHATTISGARH**

వచ్చే సంవత్సరం మార్చి 31 నాటికి ఛత్తీస్ గఢ్ లోనే కాకుండా యావత్ భారతదేశంలో నక్సలిజం ఒక చరిత్రగా మిగిలిపోతుందని హోంమంత్రి అమిత్ షా అన్నారు. రాయ్ పూర్ లో నిన్న సాయంత్రం అమిత్ షా వామపక్ష తీవ్రవాదంపై జరిగిన సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోద

నేతృత్వంలో  కేంద్రంలోను, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం నక్సలిజాన్ని పూర్తిగా అణచివేసేందుకు  పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటోందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వెయరాదని సూచించారు. నక్స్ లైట్లు ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రంలోకి వెళ్లకుండా రాష్ట్ర పోలీసులు కేంద్ర భద్రతా సంస్థలు సమన్వయంతో పని చేయాలని కూడా అమిత్ షా కోరారు. ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**NSD**

----------------------------------

**RAJASTHAN- AMIT SHAH VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు రాజస్తాన్ లో పర్యటిస్తున్నారు. కోట్ పుతి, బహదూర్ జిల్లాల్లోని పావుతాలో జరిగే పలు మతపరమైన  కార్యక్రమాల్లో పాల్గొంటారు. భావూడిలో యోగి బాబా బాల్ నాథ్ తపోస్థలిలో జరిగే 108 హుండియా రుద్ర మహా మృత్యుంజయ మహాయాగంలో పాల్గొంటారు. సనాతన ధర్మ సమ్మేళనంలో ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్ తదితరులు పాల్గొంటారు.

**NSD**

----------------------------------

**PREZ- PORTUGAL VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుండి  ఈ నెల 10వ తేదీ వరకు పోర్చుగల్, స్లోవేకియా దేశాల్లో పర్యటిస్తారు. రాష్ట్రపతి ఈ రోజు బయలుదేరి రాత్రి పొద్దుపోయాక పోర్చుగల్ చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి పోర్చుగల్ అధ్యక్షుడు మార్సెలో రెబెలో డిసొసాతో సమావేశమై ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. పోర్చుగల్ ప్రధాన మంత్రి లూయిస్ మోంటెనెగ్రో, జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు జోస్ పెడ్రో అగ్యుయర్-బ్రాంకోతో కూడా రాష్ట్రపతి ముర్ము సమావేశం అవుతారు. స్లోవేకియాలో అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రి, ప్రధాన మంత్రి రాబర్ట్ ఫికోతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు.

**NSD**

--------------------------------

**PM - BJP FOUNDATION DAY**

ఈ రోజు భారతీయ జనతా పార్టీ 45వ స్థాపన దినోత్సవం సందర్భంగా ప్రదానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నిర్మాణానికి ఆహారహం పాటుపడుతూ అనేక పోరాటాల్లో పాల్గొని త్యాగాలు చేస్తున్న తోటి కార్యకర్తలకు అభినందనలని మోదీ పేర్కొన్నారు. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసేందుకు ఇది అంకితమయ్యే ముఖ్యమైన రోజు అని తెలిపారు. పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సీనియర్ నాయకులు చేసిన కృషికి గాను అధ్యక్షుడు నడ్డా కృతజ్ఞతలు తెలిపారు.

**NSD**

--------------------------------

**MORN. IPL CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభం అవుతుంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో గుజరాత్ 2 మ్యాచ్ లు గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. హైదరాబాద్ జట్టు ఆడిన నాలుగు మ్యాచుల్లో ఒక విజయం మాత్రమే నమోదు చేసి అట్టడుగున ఉంది. కాగా నిన్న రాత్రి చండీగఢ్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ పై 50 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NSD**

**--------------------------------**

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

---------------------

**KAH::ABHISHEK DP-I**
**06.04.2025**
**DAY PM - PAMBAN INAUGURATION**

Prime Minister Narendra Modi will inaugurate the historic new Pamban Rail Bridge today. He is expected to arrive from Srilanka to the Naval airbase at Mandapam by IAF helicopter. As today is the auspicious RamNavami, Prime minister will offer obeisance at the Rameswaram Temple. Apart from inaugurating the sea lift bridge,he will also inaugurate and lay foundation for Rs.8300 Crore worth rail and road projects. Mr.Modi

will flag off the Rameswaram Tambaram Express and also flag off a ship which will first pass through the vertical lift sea bridge.

The rail will pass through the newly laid track for the first time.The expected life span of the bridge is 58 years. It has an automated electro mechanical lift system which will help the bridge rise to 17 meters allowing smooth ship passing through . The bridge built at a cost of Rs.550 Crore carries a deep cultural significance to the Ramayana and links Rameswaram to the mainland.The bridge is constructed with stainless steel reinforcement, high grade protective paint and fully welded joints. It is designed for dual rail tracks to accommodate future demands, and a special coating to protect against corrosion. The century old defunct Bridge was constructed in 1914 and was the only link between Rameswaram and the mainland and served as a cultural icon .

**JOY/CHENNAI/ MAIL 1207 HRS**

**VISHNU DP-I**
**06.04.2025**
**PREZ - RAM NAVAMI**

President Droupadi Murmu has wished all countrymen on the holy festival of Ram Navami. In a social media post, she emphasized the values of religion, justice, and duty that the festival represents.The President highlighted the concept of Ram Rajya, the ideal model of governance that Lord Ram established, which is revered for its principles of justice, welfare, and prosperity for all citizens. she also called upon the countrymen to take a pledge to work together for the creation of a developed India.

**<><><> AMAN/0906 HRS**

**VISHNU MP-I**
**06.04.2025**
**PM - RAM NAVAMI**

Prime Minister Narendra Modi has greeted the people on the occasion of Ram Navami. In a social media post, he said, the blessings of Prabhu Shri Ram will always remain upon us and guide us in all our endeavours. Mr. Modi also expressed his anticipation for today's visit to Rameshwaram.

**<><><> AMAN/0748 HRS**

**VISHNU MP-I**

**06.04.2025**

**REV. PREZ- PORTUGAL VISIT (CURTAIN RAISER)**

President of India, Droupadi Murmu, will embark on State Visits to Portugal and Slovakia from tomorrow until the 10th of this month. **She will departure today and will reach Portugal later tonight**. During her visit to Portugal, President Murmu will meet and hold delegation-level talks with her counterpart, President Marcelo Rebelo de Sousa. She will also meet Portugal's Prime Minister, Luis Montenegro, and the President of the National Assembly, Jose Pedro Aguiar-Branco.

In Slovakia, President Murmu will hold bilateral meetings with Slovak President Peter Pellegrini and Prime Minister Robert Fico. More from our correspondent...

(**V/C- POOJA P VARDHAN )**

***President Draupadi Murmu's visit to Portugal is taking place after a gap of 27 years, and comes as India and Portugal are celebrating 50 years of re-establishment of diplomatic relations. India and Portugal share historic and friendly bilateral ties which have evolved over the years into a modern and dynamic partnership. The visit will provide further impetus to India's growing relations with Portugal. President Droupadi Murmu will also visit Slovakia. This will be the first visit by the President of India to Slovakia in 29 years. The State Visit by President will provide an opportunity to further strengthen and broaden bilateral relations of India with Portugal and Slovakia and will also strengthen India and EU relationship. Pooja P. Vardhan, Akashwani News, Delhi.***

**<><><> CB/Pooja P. Vardhan/MP/MAIL/0823 HRS**

**VISHNU MP-I**

**06.04.2025**

**PM - BJP FOUNDATION DAY**

Prime Minister Narendra Modi along with BJP President Jagat Prakash Nadda has wished the Party workers on Bhartiya Janata Party's 45th Foundation Day. In a social media post, Mr. Modi extended greetings to his fellow party-workers and thanked them for their hard work, struggles and sacrifices for building the party over the years. He added that this

important day makes us reiterate our unparalleled commitment to work towards India's progress and realise the dream of a Viksit Bharat.

Meanwhile, Mr. Nadda also thanked the party workers and paid respects to the senior party leaders for expanding the party nationwide.

**<><>AMAN/0803 HRS**

**VISHNU::JAIRAJ MP-I**
**06.04.2025**
**SHAH - CHHATTISGARH**

Union Home Minister Amit Shah has said that before 31 March next year, Naxalism will become history in the entire country including Chhattisgarh. During his Chhattisgarh visit, while chairing a departmental meeting organized to review the situation of left wing extremism in the capital Raipur last evening, the Union Home Minister said that the double engine government under the leadership of Prime Minister Narendra Modi is leaving no stone unturned in the total eradication of Naxalism. The meeting was attended by Chhattisgarh Chief Minister Vishnudev Sai, Deputy Chief Minister Vijay Sharma as well as senior officials of the Union Home Ministry, Central Armed Police Force and Chhattisgarh Government. More from our correspondent:

**V/C- VIKALP SHUKLA**

***During the review meeting, Union Home Minister Amit Shah said that the momentum of the anti-Naxal campaign should not be reduced under any circumstances. He said that the ongoing fight against Naxalites should not be allowed to get scattered. Mr. Shah said that there should be better coordination between the state police and central security agencies to catch the Naxalites fleeing from one state to another. The Union Home Minister asked the officials to ensure that the people of Naxal-affected areas should get equal opportunities for development. Earlier, while interacting with the Operational Commanders of Anti-Naxal Operations in Dantewada yesterday, the Union Home Minister said that security forces have marginalized the Naxalites. Vikalp Shukla, Akashvani News, Raipur.***

**<><><> VIKALP SHUKLA/RAIPUR/MAIL/0723 HRS.**

**KAH::ABHISHEK DP-II**
**06.04.2025**

**FUR REV PM- SRI LANKA**

Prime Minister Narendra Modi and Sri Lanka President Anura Kumara Dissanayake inaugurated the Maho Omanthai railway project a shortwhile ago. The two leaders also unveiled a plaque to launch the signaling system on Maho Anuradhapura section. Both projects are India backed and will ensure smooth, safe and reliable operation of trains between northern part of the country and Colombo.

Earlier today, the two leaders prayed at the Jaya Sri Maha Bodhi temple and sought blessings. PM will conclude his 3 day visit of Sri Lanka today and travel to Mandapam.

**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO 1053 HRS**

**KAH::ABHISHEK DP-I**

**06.04.2025**

**RAJASTHAN- AMIT SHAH VISIT**

Union Minister of Home Affairs Amit Shah is set to visit Rajasthan today. During his visit, Mr. Shah will participate in several religious functions in Pawta, located in the Kotputli-Bahador district. He will take part in the completion of the 108 Kundiya Rudra Mahamrityunjay Mahayagya organized at the Taposthali of Yogi Baba Balnath in Bavdi. Additionally, Mr. Shah will address the Sanatan Dharma Sammelan. Huge number of Devotees from various states, including Rajasthan, are expected to attend this grand religious event celebrating tradition and spirituality. Chief Minister Bhajan Lal Sharma, Union Minister Bhupendra Yadav, Jaipur Rural MP Rao Rajendra, and several MLAs will also participate in the program. Security and other arrangements have been made for the Home Minister's visit.

**JITENDRA DWIVEDI/ JAIPUR/ MAIL 1040 HRS**

**KAH DP-II 06.04.2025**

**DAY IPL CRICKET**

In IPL T20 Cricket, Sunrisers Hyderabad will face Gujarat Titans in Hyderabad this evening. The match is scheduled to begin at 7:30 PM at Rajiv Gandhi International Stadium. Gujarat, with two wins from three matches, stands third in the points table, while Hyderabad, with just one win from four matches is at the bottom of the table and desperate to halt a

three-match losing streak.

Rajasthan Royals defeated Punjab Kings by fifty runs at the Maharaja Yadavindra Singh International Cricket Stadium in Chandigarh last night.

In another match earlier yesterday, Delhi Capitals defeated Chennai Super Kings by twenty five runs at the M. A. Chidambaram Stadium in Chennai.

With three successive wins, Delhi Capital are on the top in Points Table whereas Royal Challengers Bengaluru hold the second position, winning two of their three matches.

**<><><> NET/HLS/1056 HRS**

**KAH::ABHISHEK DP-II**
**06.04.2025**

**REV. ADD OVERALL- PM SRI LANKA**

During the discussions, both leaders addressed the fishermen issue where India maintained that the issue addressed in a humanitarian manner and urged early release of the captured fishermen and their boats. Foreign Secretary Vikarm Misri has said that the Sri Lankan government has released 11 fishermen as a gesture of goodwill and more would be **relased** soon.

**Telangana- Celestial Wedding:**

Thousands of devotees today witnessed the celestial wedding, at Sri Sita Ramachandra Swamy temple in Bhadrachalam town in Telangana on the occasion of Ram Navami fetsival. The annual customary celebrations have been held with gaiety, in a grand manner. Devotees from Telangana and neighbouring states thronged the temple town to have glimpses of the Celestial Wedding held at Mithali Stadium in the temple town. A group of priests performed elaborate rituals to mark the celestial celebrations. State Chief Minister Revanth Reddy presented silk clothes and pearls on behalf of the state government.